క్లుప్తంగా

బీజేపీలో చేరిక



జక్రాన్‌పల్లి: జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు, సికింద్రాపూర్ మాజీ ఉపసర్పంచ్ లోలం జగదీశ్వర్ బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఎమ్మెల్యే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి, డిచ్‌పల్లి మాజీ ఎంపీపీ గద్దె భూమన్న ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు జగదీశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితుడినై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు.

బీజేపీ మండల ఉపాధ్యక్షుడిగా బాలునాయక్

నిజామాబాద్‌రూరల్: బీజేపీ మోపాల్ మండల ఉపాధ్యక్షుడిగా బాలునాయక్ నియామకం అయ్యారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ బాలునాయక్‌కు నియామకపత్రాన్ని బుధవారం అందజేశారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు బాలునాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీ సురేశ్ షెట్కార్‌ను కలిసిన గడుగు



నిజామాబాద్ సిటీ: జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేశ్ షెట్కార్‌ను రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అంశాలపై చర్చించారు. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వీడీసీలు తీరు మార్చుకోవాలి

నిజామాబాద్ సిటీ: జిల్లాలోని గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీ పేరుతో సాగుతున్న అరాచకాలను కోర్టు తీర్పుతో ఇకనైనా తీరు మార్చుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జక్రాన్‌పల్లి మండలం కొలిప్యాకవాసి రుక్మాబాయి కుటుంబ సభ్యులను వీడీసీ 2020లో సాంఘిక బహిష్కరణ చేసిన ఘటనపై 15 మందికి జైలు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పు అభినందనీయమన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండారం విద్యార్థులకు జాతీయస్థాయి బహుమతులు



అశ్విని



విజయలక్ష్మి

నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు జాతీయస్థాయి కవితా బహుమతులు వరించినట్లు జీహెచ్ఎం అమర్నాథ్ తెలిపారు. ఏప్రిల్‌లో వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కవితా పోటీల్లో 9వ తరగతి చదివే ఎస్.అశ్విని, ఏడో తరగతి చదివే విజయలక్ష్మిలు బహుతులు సా. దించారు. అక్కాచెల్లెల్లు అయిన అశ్వినీ, విజయలక్ష్మిలు 'అమ్మకు ఆదివారం సెలవు' అంశంపై కవితలు రాశారు. ఈ నెల 10న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నట్లు సంస్థ నిర్వాహకులు మధుకర్ వైద్యుల తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి బహుమతులు అందుకోవడం గర్వకారణమని హెచ్ఎం ప్రశంసించారు. విద్యార్థులకు మార్గదర్శనం వహించిన తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేశ్ రావు, డాక్టర్ వారె దస్తగిరి, నరేంద్రమూర్తిలను అభినందించారు.

ఆదమరిస్తే అంతే సంగతి



నిజామాబాద్ సిటీ: నగరంలోని మ్యాన్‌హోల్స్, డ్రైనేజీలు నోళ్లు తెరుచుకుంటున్నాయి. రోడ్డు పక్కన ఉన్న ఫుట్‌పాత్‌ల మధ్యలో రాళ్లు తొలగిపోయి ఉంటున్నాయి. ఫుట్‌పాత్‌లపై సురక్షితంగా ఉంటుందని కాలిబాటన నడిచేవారు ఆదమరిస్తే మాత్రం అంతే సంగతి. చూసుకోకుండా నడిస్తే అందులోపడి ప్రమాదాలకు గురికావడం ఖాయం. పాత కలెక్టరేట్, కలెక్టర్ గ్రౌండ్ వద్ద ఉన్న ఫుట్‌పాత్ ప్రమాదకంగా మారింది. బల్దియా అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలి.

రోడ్డుపైనే చెత్త.. పడకేసిన పారిశుధ్యం



రోడ్డు పక్కన ఉంచిన పాత పరుపులు



ఇరుకైన రోడ్డు పక్కనే చెత్తాచెదారం

- 20 రోజులుగా పేరుకుపోయిన చెత్తతో దుర్గంధం
- ఇబ్బందిపడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారులు ఓ పక్క పారిశుద్ధ్య ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుంటే పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు మాత్రం మరోపక్క చెత్తా, చెదారం తొలగింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో స్థానిక ప్రజలు పేరుకుపోతున్న చెత్తాచెదారం, వ్యర్థాలతో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ ఎదురుగా, రవితేజ మెస్ వెనుక కాలనీలో ఎక్కడ పడితే అక్కడ చెత్త చెదారం చేరుతోంది. సమీపంలోనే ప్రభుత్వ మహిళల వసతి గృహం, ప్రైవేట్ వసతి గృహాలు, మెస్సులు, హోటళ్లు ఉన్నాయి. వీటికి సమీపంలోనే ప్రముఖ రాజకీయ ప్రముఖుల నివాసాలు ఉన్నాయి. ఆ రోడ్లన్నీ ఇరుకైన రోడ్లే. దీనికి తోడు ఇరుకు రోడ్లపై కొందరు పాడైపోయిన పరుపులు, కొట్టేసిన చెట్ల కొమ్మలను పెడుతున్నారు. దీనిని తొలగించడంలో మాత్రం పారిశుధ్య సిబ్బంది, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ పట్టించుకోవడం లేదు. గత 20 రోజులైనా ఇదే దుస్థితి. శానిటరీ ఇన్‌స్పెక్టర్, జవాన్‌లకు వేర్వేరుగా ఫోన్ చేసినా స్పందించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. వర్షాలు పడితే చెత్త తడిసి దుర్గంధం వ్యాపిస్తోందని వాపోతున్నారు. ఇకనైనా బల్దియా ఇన్‌చార్జి ఎంహెచ్‌వో, శానిటరీ సూపర్‌వైజర్‌లు స్పందించి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

మోదీ హయాంలోనే సుపరిపాలన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

- బీజేపీపై జరుగుతున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- పనిచేసిన వారికే భవిష్యత్తులో పదవులు
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాద్ సిటీ: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోనే దేశ ప్రజలకు సుపరిపాలన అందుతోందని, అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారయణ గుప్తా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో 'వికసిత్ భారత్–అమృత కాలం' పేరుతో సమావేశం నిర్వహించారు. సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదకొండేళ్లుగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని అన్నారు. పేదల సంక్షేమం, పారదర్శక పాలన, సమగ్ర అభివృద్ధి దిశగా సాగుతోందని అన్నారు. ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, హర్ ఘర్ జల్, స్వచ్ఛ భారత్, జన్‌ధన్ యోజన వంటి పథకాలు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయన్నారు. కేంద్రం సాహసోపేతంగా విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూరు నిర్వహించిందని కానీ విపక్షాలు మాత్రం ప్రధాని మోదీపై అనవసర విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రతి బీజేపీ కార్యకర్త విపక్షాల విషప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. ఇది ప్రతి కార్యకర్త బాధ్యత అన్నారు. పార్టీకోసం కష్టపడ్డవారికి భవిష్యత్తులో పదవులు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో పోతనకర్ లక్ష్మీనారాయణ, నాగోల్ల లక్ష్మి నారాయణ, రామచందర్, కలిగోట గంగాధర్, పద్మ రెడ్డి, గంగోనె సంతోష్, సుధాకర్ చారి, మాస్టర్ శంకర్, ఇప్పకాయల కిశోర్, ఆనంద్ రావు, కోడూరు నాగరాజ్, నాయకులు, యువ మోర్చా, మహిళా మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



పెద్దవాల్గోట్‌లో చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఘన్‌పూర్‌లో..

సిరికొండ: మెరుగైన వైద్యం చేయించుకోలేని బాధితులకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సిరికొండ మండలంలోని చిన్నవాల్గోట్, పెద్దవాల్గోట్, తూంపల్లి, గోప్య తండాలో బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. చిన్నవాల్గోట్‌లో గోవర్ధన్‌రెడ్డి, మహిపాల్, సాయారెడ్డి, భాస్కర్, లింబాద్రి, తూంపల్లిలో లక్ష్మణ్, రాజేశ్వర్‌గౌడ్, బాలరాజ్‌నాయక్, లక్ష్మణ్‌గౌడ్, మోజీరాం, శ్రీకాంత్, పెద్దవాల్గోట్‌లో నర్సారెడ్డి, రాంరెడ్డి, నర్సారెడ్డి, నర్సింగ్, సురేందర్, గోప్య తండాలో సంతోష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపల్లెలో..

ఇందల్వాయి: మండలంలోని ఎల్లరెడ్డిపల్లె, నల్లవెల్లి గ్రామాల్లో బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. నల్లవెల్లిలో 26 మందికి, ఎల్లారెడ్డిపల్లెలో 12 మందికి చెక్కులను అందించినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ దన్ల రాజు, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ డెలిగెట్ తలారి సుధాకర్, నాయకులు కర్సం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో..

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్ గ్రామానికి చెందిన 11 మంది బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ షాదుల్లా అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రామకృష్ణ, డాక్టర్ లింబాద్రి, శక్కరికొండ సాగర్, హరీశ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఇందల్వాయి: మండల కేంద్రంలోని కేజీబీవీ నందు ఆంగ్లంలో సీఈసీ తరగతులను బోధించేందుకు అర్హులైన మహిళా అధ్యాపకుల నుంచి తాత్కాలిక పద్ధతిన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేకాధికారి సీహెచ్ వర్ష బుధవారం తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్, ఎకనామిక్స్, కామర్స్, సివిక్స్ సబ్జెక్టుల వారిగా ఒక్కో అధ్యాపకులను భర్తీ చేస్తామని, అభ్యర్థులు తప్పనిసరిగా బీఈడీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలన్నారు. ఆసక్తిగలవారు తమ దరఖాస్తులను రేపు సాయంత్రం 5 గంటలలోగా కేజీబీవీలో అందించాలని సూచించారు.

ధర్పల్లి కేజీబీవీలో..

ధర్పల్లి: మండల కేంద్రంలోని కేజీబీవీలో ఆంగ్లంలో ఇంటర్ తరగతులు బోధించేందుకు అర్హులైన మహిళా అధ్యాపకుల నుంచి తాత్కాలిక పద్ధతిన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకధికారిణి సుమలత బుధవారం తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్, గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం సబ్జెక్టుల వారిగా ఒక్కో అధ్యాపకులను భర్తీ చేస్తామని, అభ్యర్థులు తప్పనిసరిగా బీఈడీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలన్నారు. ఆసక్తిగల వారు తమ దరఖాస్తులను రేపు సాయంత్రం 5 గంటలలోగా కేజీబీవీలో అందించాలని సూచించారు.

ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో..

ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో గంటల ప్రాతిపదికన బోధించేందుకు ఉపాధ్యాయులు, అధ్యాపకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు–2, ఇంగ్లిష్–1, గణితం–2, బోటనీ–1, జువాలజీ–1, భౌతిక శాస్త్రం–1 సబ్జెక్టుల వారిగా అధ్యాపకులను భర్తీ చేస్తామని, అభ్యర్థులు తప్పనిసరిగా బీఈడీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలన్నారు. 6, 7, 8 తరగతులలో తెలుగు–1, హిందీ–1, గణితం –1, సామాన్య శాస్త్రం–1 బోధించేందుకు ఉపాధ్యాయులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు డిగ్రీ, బీఈడీ, టెట్ అర్హత కలిగి ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులను ఈ నెల 11లోగా ధర్పల్లి ఆదర్శ పాఠశాల కార్యాలయంలో అందించాలన్నారు.

కేజీబీవీలో ఇంటర్ ప్రవేశాల కోసం..

ధర్పల్లి: మండల కేంద్రంలోని కేజీబీవీలో నూతన ప్రవేశాల కోసం విద్యార్థినుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారిణి సుమలత బుధవారం తెలిపారు. విద్యార్థులు ఇటీవల పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారై ఉండాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూభారతితో సమస్యలు పరిష్కారం

- ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఏఎంసీ చైర్మన్

నిజామాబాద్ రూరల్: భూభారతితో రైతుల భూకష్టాలు దూరమవుతాయని నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. రూరల్ మండలం అమ్రాబాద్‌లో బుధవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో గత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణితో భూముల సమస్యలు పెరిగిపోయాయని, వాటిని పరిష్కరించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చిందని అన్నారు. రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి అధికారులకు అందజేశారు. సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిబంధనల ప్రకారం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సాదా బైనామా భూములకు భూభారతి చట్టంతో పరిష్కారం దొరుకుతుందన్నారు. విస్తీర్ణం, పేర్లలో మార్పులు, చేర్పులు ఉన్న వారు సదస్సుల్లో దరఖాస్తులు అందించాలని సూచించారు. కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లోళ్ల సాయిరెడ్డి, నాయకులు రాజేశ్, ముత్యంరెడ్డి, ఈదుళ్ల సాయిలు, ఈశ్వర్ నాయక్, డాన్ శీను, పెద్దోళ్ల సాయిరెడ్డి, ఏరా సాయిలు, కాంతి సుమన్, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీవో



సుద్దపల్లి సదస్సులో..

సిరికొండ: రెవెన్యు సదస్సులో వచ్చిన దరఖాస్తులను మాడ్యూల్ వారీగా విభజన చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్ ఆదేశించారు. మండలంలోని న్యావనంది, కొండాపూర్ గ్రామాల్లో రెవెన్యు సదస్సులను బుధవారం నిర్వహించారు. న్యావనందిలో ఆర్డీవో పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ రవీందర్‌రావు, ఉప తహసీల్దార్ ప్రవీణ్, ఎమ్మార్ఐ గంగరాజం, ఏఆర్ఐ నాగన్న సిబ్బంది పాల్గొన్నారు.

సుద్దపల్లిలో..

డిచ్‌పల్లి: భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తహసీల్దార్ కె సతీశ్‌రెడ్డి, నాయబ్ తహసీల్దార్ శ్రీకాంత్ పేర్కొన్నారు. మండలంలోని సుద్దపల్లి, బీబీపూర్ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. సుద్దపల్లిలో 107, బీబీపూర్‌లో 67 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐలు సంతోష్, భూపతి ప్రభు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడితో భూసారం మెరుగు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు

ధర్పల్లి: పంట మార్పిడితో భూసారాన్ని మెరుగుపరచడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని రుద్రూర్ ప్రాంతీయ వరి పరిశోధన శాస్త్రవేత్త రమ్య రాథోడ్ అన్నారు. మండలంలోని హొన్నాజిపేట్ రైతు వేదికలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారి వెంకటేశ్‌తో పాటు శాస్త్రవేత్త రమ్య రాథోడ్‌పాల్గొని రైతులకు పలు అంశాలపై, శాస్త్రీయ వ్యవసాయ విధానంపై పలు సూచనలు చేశారు. రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకాన్ని చేపట్టాలని సూచించారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసినప్పుడు రసీదులను తీసుకోవాలన్నారు. వరి పంటలో తడి–పొడి విధానంతో 30 శాతం వరకు నీటి వినియోగాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. పప్పు దినుసులు, నూనె గింజలు వంటి పంటలను సాగు చేస్తే అధిక దిగుబడి పొందవచ్చని వివరించారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి అభిషేక్, సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, సీఈవో గంగ నర్సయ్య, ఏఈవో లావణ్య, రైతులు పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ

డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లిలో మాజీ కోఆప్షన్ మెంబర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మెట్టు శాంసన్ ఆధ్వర్యంలో 20 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను బుధవారం అందజేశారు. లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు. అలాగే 11 మంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటస్వామి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, దేవకరుణ, సుదర్శన్, ఇబ్రహీం, దన్‌రాజ్, అమీర్‌అలీ, విజయకాంత్, వినోద్, సంతోష్, రజిని, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు ప్రారంభం

సిరికొండ: మండలంలోని కొండాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్‌తో కలిసి కాంగ్రెస్ నాయకులు బుధవారం ప్రారంభించారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుచ్చన్న, శ్రీధర్, చంద్రాగౌడ్, జగన్, కిశోర్‌గౌడ్, గౌసొద్దీన్, ఫారూఖ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుధ్య పనుల పరిశీలన



బోర్గాం(పి)లో పనులను పరిశీలిస్తున్న కమిషనర్

నిజామాబాద్ సిటీ: బల్దియా పరిధిలో వంద రోజుల ప్రత్యేక పారిశుధ్య పనులు జరుగుతున్నాయి. రెండో రోజు బుధవారం నగరంలోని పలు డివిజన్లలో జరుగుతున్న పనులను కమిషనర్ దిలీప్‌కుమార్ పరిశీలించారు. నగరంలోని బోర్గాం(పి), సంజీవ్‌రెడ్డి కాలనీ, గూడెం కాలనీ, పాంగ్ర కాలనీల్లో పర్యటించారు. రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్త తొలగింపు, మురుగు కాలవల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, మురికినీరు నిల్వ కాకుండా చూడటం, దోమలు పెరగకుండా ఫాగింగ్, బాల్స్ వేయడం వంటి పనులు చేపట్టారు. 30 మంది ప్రత్యేక బృందంతో పనులు నిర్వహించారు. జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్, జవాన్లు, ప్రత్యేక బృందాన్ని కమిషనర్ అభినందించారు. పనులు వేగవంతంగా జరగడంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

లయన్స్ సేవలు విస్తరింపజేయాలి



మాట్లాడుతున్న ఉదయసూర్యభగవాన్

నిజామాబాద్‌నాగారం: లయన్స్ సేవలను 2025–26 సంవత్సరంలో మరింత విస్తరింపజేయాలని, విద్య, వైద్యంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని లయన్స్ ఇంటర్నేషనల్ నిజామాబాద్ రీజియన్ చైర్మన్ ఉదయసూర్యభగవాన్ అన్నారు. బుధవారం నగరంలోని ఓ హోటల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఎస్టీల బాధ్యతలు గుర్తించి ఇతర కార్యవర్గం, సభ్యులతో మమేకమై విభిన్నంగా నూతన ఒరవడితో సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు పి లక్ష్మీనారాయణ, బి నరసింహారావు, దారం భూమన్న, అనన్‌కుమార్, నాగేశ్వరరావు, గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,500	వెండి(కిలో)	1,03,500
22 క్యారెట్స్	90,002		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	14	26	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	35	60
జీరకాయ	50	70	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	80	130	గోజగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	30	50
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	70	100	చామగడ్డ	30	50
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	90	మామిడికాయ	30	50

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 థగ్‌లైఫ్ -1.25,7.35, 10.40
సింగిల్ -4.30
స్క్రీన్-2 ఖలేజా(తెలుగు)-10.30,4.30, 10.30
భైరవం -1.30, 7.30
స్క్రీన్-3 లవ్ కరు యా(హిందీ)-11.00
నరివెట్ట 1.30- ఘటికాచలం -4.30
షష్టిపూర్తి -7.20, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-10.40, 7.20
ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్ -2.10
శుభం -4.40 -భూల్ చుక్ మాఫ్(హిందీ)- 10.50
స్క్రీన్-2 సింగిల్(తెలుగు)-11.00,1.40, 7.35
భూల్ చుక్ మాఫ్(హిందీ)-4.30
థగ్‌లైఫ్(తెలుగు)-10.35
స్క్రీన్-3 కరాటే కిడ్ లెజెండ్స్ -11.10
షష్టిపూర్తి(తెలుగు)-1.25, సింగిల్(తెలుగు)-4.50
కరాటే కిడ్ లెజెండ్స్(ఇంగ్లీష్)-7.45, 10.00
స్క్రీన్-4 ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్ - 10.30
శుభం(తెలుగు)-1.30 -థగ్‌లైఫ్(తెలుగు)-4.25
ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(ఇంగ్లీష్)-7.50
ఖలేజా(తెలుగు)-10.20
శుభం(తెలుగు)-1.35 ఖలేజా(తెలుగు)-6.45

లలితామహల్ భైరవం **దేవి** కరాటే కిడ్ లెజెండ్స్
నటరాజ్ కేసరి చాప్టర్-2 **విజయ్** థగ్‌లైఫ్

సంక్షిప్తం

విభశ్రీకి కలెక్టర్ అభినందన



నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రానికి చెందిన కూడిపూడి నృత్య కళాకారిణి విభశ్రీని కలెక్టర్‌రాజీవ్‌గాంధీ హనుమంత్ బుధవారం తన కార్యాలయంలో అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి నవరస శాస్త్రీయ సంగీత నాట్య కళారూపాల పోటీల్లో విభశ్రీ పాల్గొని తరంగం నృత్యం ప్రదర్శనకు ప్రత్యేక జ్యూరీ నాట్య మయూరి అవార్డు అందుకుంది. చిన్నారితో పాటు తల్లితండ్రులు విజయ్‌కుమార్, ప్రసన్న లను కలెక్టర్ అభినందించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు

ఖలీల్‌వాడి: నగరంలోని గాంధీచౌక్ వద్ద మంగళవారం రాత్రి గాజులపేట్‌కు చెందిన గుడుమల శంకర్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడినట్లు ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించి స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జి నూర్జహాన్ ఎదుట హాజరుపరచగా రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



జక్రాన్‌పల్లి: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జక్రాన్‌పల్లి ఎస్సై మాలిక్ సూచించారు. బుధవారం మండలంలోని పడకల్‌లో సైబర్ నేరాలు, గంజాయి, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు జీవన్, ప్రశాంత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రాములునాయక్ నియామకంపై హర్షం



జక్రాన్‌పల్లి: పీసీసీ సలహా కమిటీలో సభ్యుడిగా రాములు నాయక్ నియామకంపై జిల్లా బంజారా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రాములు నాయక్‌ను నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బంజారా భేరి జిల్లా అధ్యక్షుడు సంతోష్‌నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మోహన్‌నాయక్, జోర్‌సింగ్‌చౌహాన్, బాదవత్ రవి నాయక్, రాంచందర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.